క్లుప్తంగా

రోడ్డు పనులకు శంకుస్థాపన



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: మండలంలోని జాడుపూడి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల జేసీఎస్ ఇన్‌చార్జి కొణపల సురేష్, వైఎస్సార్‌సీపీ నేతలు పలికల జయరాం, పిలక సోమేష్, పిలక మోహనరావు, మాజీ సర్పంచ్ పిలక చిన్నబాబు, కృష్ణారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు రాళ్లు వేయాలి

- ఆర్డీవో సీతారామ్మూర్తి



సర్వేరాళ్లు పరిశీలిస్తున్న ఆర్డీవో సీతారామ్మూర్తి

నందిగాం: గ్రామాల్లో రీసర్వే పూర్తైన వెంటనే సరిహద్దు రాళ్లు వేయాలని పలాస ఆర్డీవో తమరాల సీతారామమూర్తి అన్నారు. మండలంలో సర్వే పూర్తైన లఖిదాసుపురం గ్రామంలో సర్వే రాళ్లు పాతే కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లఖిదాసుపురం, బంజీరుపేట, చిన్నారి గోకర్ల పల్లిలో సర్వే పూర్తయ్యిందన్నారు. ఆయా గ్రామాల్లో సర్వేరాళ్లు వేస్తున్నట్లు తెలియజేశారు. గ్రామాల్లో సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

పెద్దతామరాపల్లి వీఆర్వోపై విచారణ

మండలంలోని పెద్దతామరాపల్లి వీఆర్వో గున్న కోటేశ్వరరావుపై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్డీవో సీతారామ్మూర్తి, నందిగాం డీటీ భాగ్యలక్ష్మితో కలిసి గురువారం విచారణ జరిపారు. వీఆర్వో విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నాడనే ఫిర్యాదు మేరకు స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. విచారణలో తమిరె దేవేంద్ర, పోలాకి ఢిల్లేశ్వరరావు, జీరు నాని, వీఆర్వో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల స్థలంపై విచారణ

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఆనుకొని జగద్ధాత్రి స్వర్ణకారుల సొసైటీ స్థలం హక్కుపై టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి గురువారం విచారణ చేపట్టారు. సొసైటీకి చెందిన వేర్వేరు సభ్యులతో పాటు పరిశ్రమల శాఖాధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. స్థలం ప్రస్తుతం వివాదాస్పదంగా ఉన్న కారణంగా, పూర్తిస్థాయిలో విచారణ జరిగేంత వరకు జగద్ధాత్రి స్వర్ణకారుల సొసైటీ పేరుతో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

'వెసులుబాటు కల్పించాలి'

టెక్కలి: భవన నిర్మాణాలకు అవసరమైన సామగ్రిని ట్రాక్టర్లతో తరలించే విషయంలో ఎటువంటి ఆంక్షలు లేకుండా వెసులుబాటు కలిగేవిధంగా చూడాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ విశ్వ సముద్ర సంస్థ ప్రతినిధులను కోరారు. టెక్కలిలో నియోజకవర్గంలోని ట్రాక్టర్ల యజమానులు, విశ్వ సముద్ర సంస్థ ప్రతినిధులతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ.. ప్రస్తుతం మైనింగ్ విధానంలో విశ్వ సముద్ర సంస్థకు ఏజెన్సీ అప్పగించారని పేర్కొన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణాలు, వ్యవసాయ అవసరాల కోసం ట్రాక్టర్లతో ముడి సరుకు తరలించేటప్పుడు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే సామాగ్రి తరలించే విషయంలో పూర్తిస్థాయిలో అనుమతులు తీసుకోవాలని ట్రాక్టర్ల యజమానులకు సూచించారు. సమావేశంలో విశ్వ సముద్ర హెచ్ఆర్ మేనేజర్ చక్రవర్తితో పాటు ట్రాక్టర్ల యజమానులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేతో రైతులకు మేలు

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ తడక యశోద అన్నారు. మండలంలోని పలాసపురం గ్రామంలో భూసర్వేలో భాగంగా హద్దురాళ్లు గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, సర్వేయర్ శశి, రైతులు దున్న మోహనరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి పనులు వినియోగించుకోవాలి'

సోంపేట: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ సూచించారు. మండలంలో బెంకిలి పంచాయతీలోని బలరాం సాగర్ చెరువులో ఉపాధి హామీ పనులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేతనదారులతో మాట్లాడుతూ సమయపాలన పాటించి, సక్రమంగా పనులు నిర్వహిస్తే గరిష్ట వేతనం అందుతుందన్నారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు మద్దు వాసుదేవ్, కోట రాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: బిర్లంగిలో ఫ్యామిలీ డాక్టర్ వాహనం ప్రారంభిస్తున్న ఎంపీపీ పుష్ప



సంతబొమ్మాళి: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



సోంపేట: సేవలు ప్రారంభిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



కవిటి: వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పేదవాడి వైద్యానికి పెద్దపీట



టెక్కలి: లింగాలవలసలో ఫ్యామిలీ డాక్టర్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ దువ్వాడ వాణి తదితరులు

- ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటి వద్దకే వైద్యం
- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభం

కాశీబుగ్గ: పేదవాడి వైద్యానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాసలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు రవాణా, మందులు, వైద్యానికి ఖర్చులు పెట్టకుండా, 104 వాహనంలో వైద్యునితో పాటు అన్ని సేవలు అందనున్నాయని తెలియజేశారు. డాక్టర్, స్టాఫ్ నర్సు, నర్సులు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటి వద్దకే వచ్చి వైద్యం అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం పలాస నియోజకవర్గంలో మూడు మండలాలకు సంబంధించిన 104 వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర సుందరమ్మ, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సునీల్, పలాస ఈవో కె.ముకుందరావు, డీఈవో లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పలాస మండలం మాకన్నపల్లి గ్రామంలో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో వంద మందికి వైద్య సేవలు అందించారు.

టెక్కలి: ప్రభుత్వం తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ఇంటి వద్దే ప్రజలకు వైద్యం అందుతుందని జెడ్పీటీసీ దువ్వాడ వాణీ అన్నారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఫ్యామిలీ డాక్టర్ పథకంలో భాగంగా టెక్కలి మండలం లింగాలవలస గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. దీనికోసం వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని తెలియజేశారు. ఎంపీపీ అట్ల సరోజనమ్మ మాట్లాడుతూ అత్యవసరమైన వైద్యం కోసం రోగులు ఇబ్బందులు పడకుండా, ఇంటి వద్దకే వైద్యులు వచ్చేవిధంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, వైస్ ఎంపీపీ పి.రమేష్, వైస్ సర్పంచ్ ఎస్.ఉమాపతి, వైద్య సిబ్బంది గాయత్రీ, ఇంద్రజ, భాగ్య, తిరుమలరావు, గోవిందమ్మ, ఆదిలక్ష్మి, చంద్రశేఖర్, 104 డివిజన్ కో–ఆర్డినేటర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: మండలంలోని గోవిందపురం, ఇజ్జువరం గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికీ నాణ్యమైన వైద్యం అందాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.రామిరెడ్డి, డాక్టర్లు అజయ్‌కుమార్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: ఫ్యామిలీ డాక్టర్‌తో ప్రజల చెంతకే వైద్యం వస్తుందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద అన్నారు. పట్టణంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను గురువారం ప్రారంభించారు. పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తడక జోగారావు, ఉప సర్పంచ్ మల్లా వెంకటరమణ, డాక్టర్ నందిత, హెల్త్ ఎడ్యుకేటర్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: పేదలకు సత్వర వైద్యం అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ ఒక మహత్తర కార్యక్రమమని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మండలంలోని బిర్లంగిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక వైద్యారోగ్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, కొళిగాం, ఈదుపురం వైద్యాధికారులు డాక్టర్ వై.కల్యాణి, డాక్టర్ వెచ్చా చలంజీ, రంగాల జానీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కవిటి: ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు మరింత చేరువగా తీసుకొచ్చేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని సర్పంచ్ సనపల జానకిరావు, ఎంపీటీసీ సనపల కృష్ణారావు అన్నారు. మండలంలోని రాజపురం పీహెచ్‌సీ పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పాత కొజ్జిరియా, నెలవంక, మాణిక్యపురం తదితర గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందజేశారు.



కాశీబుగ్గ: 104 వాహనాలకు పచ్చజెండా ఊపుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కోటబొమ్మాళి: మండలంలోని మహసాహెబ్‌పేటలో ఆసరా సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా డ్వాక్రా మహిళలతో కలిసి ఎంపీపీ రోణంకి ఉమ, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని పాత టెక్కలి పంచాయతీలో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. దీనిలో భాగంగా సర్పంచ్ తుంగాన సుశీల ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, ఏపీఎం జాంభవతి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, సీసీ ఐ.ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు బాలక శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లి జోగారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి దాలయ్య తదితరులు పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గ్రామ దేవత ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీసు, అగ్నిమాపక కేంద్రం, విద్యుత్, వైద్యాధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం గురువారం నిర్వహించారు. శానిటేషన్ కోసం అదనపు సిబ్బందిని, నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, పబ్లిక్ టాయిలెట్స్‌ను సమకూర్చుతామని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. శాంతిభద్రతల రక్షణకు, అగ్ని ప్రమాదాల నివారణకు వలంటీర్లను ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు పోలీసు, అగ్నిమాపక సిబ్బంది సూచించారు. సమావేశంలో తహసీల్దార్ గురుప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, ఎస్ఐ కె.గోవిందరావు, అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి ఆర్.సూర్యారావు, వైద్యుడు దేవేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణమణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

సమస్యలు పరిష్కరించాలి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం–రత్తకన్న రోడ్డులోని 329 నంబర్ రైల్వే లెవల్ క్రాసింగ్ (ఎల్‌సీ) గేటు వల్ల స్థానికులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఖుర్దా డివిజన్ డీఆర్ఎం రింకేష్‌రాయ్‌ను ఆయన కార్యాలయంలో గురువారం కలిసి సమస్యలను తెలియజేశారు. సమస్య పరిష్కారానికి రోడ్ ఓవర్ బ్రిడ్జి, అండర్ పాసేజ్‌లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ద్వారా విన్నవించినట్లు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు ఉదయం ఒక ట్రైన్ వేయాలని, మరికొన్ని ఎక్స్‌ప్రెస్‌లను నిలుపుదల చేయాలని కోరారు. దీనికి రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. రైల్వే డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో పనులకు సంబంధించిన కార్యచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. డీఆర్ఎంతో పాటు రైల్వే అధికారులు రవి ప్రకాష్ యాదవ్, సందీప్, జోనల్ రైల్వే యూజర్స్ కాన్సోలేటివ్ కమిటీ (జెడ్ఆర్‌యూసీసీ) సభ్యుడు కట్టా సూర్యప్రకాష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

వ్యవసాయ అధికారులతో సమీక్ష

కాశీబుగ్గ: పలాసలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 39 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లపై చర్చించారు. సమావేశంలో ఏడీఏలు ఎల్‌వీ మధు, పలాస, మందస, వజ్రపుకొత్తూరు వ్యవసాయ శాఖ మండల అధికారులు పోలారావు, నాగరాజు, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ..



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- దేవుపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

నందిగాం: సమస్యల పరిష్కారానికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నామని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దేవుపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. తమపై దుష్ప్రచారం చేస్తున్న తెలుగుదేశం నాయకులు, వారికి పథకాలు అందడం లేదని చెప్పగలరా అని ప్రశ్నించారు. నందిగాం మండలానికి ముఖ్యమైన ఆఫ్‌షోర్‌ను అచ్చెన్నాయుడు పట్టించుకోకపోతే, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.850 కోట్లు కేటాయించి పనులు శరవేగంగా చేయిస్తున్నారని తెలియజేశారు. అనంతరం ఇటీవల గ్రామంలో రీసర్వే పూర్తైన రైతులకు భూహక్కు పట్టాలు అందజేశారు. అలాగే డ్వాక్రా మహిళలతో కలిసి మూడో విడత ఆసరా సొమ్ములు జమ చేసినందుకు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణి, సర్పంచ్ యర్ర విశ్వశాంతి, ఎంపీటీసీ యర్ర చక్రవర్తి, ఎంపీడీఓ హెచ్‌వీ రమణమూర్తి, కింత ధర్మారావు, మాదిన గోపాలకృష్ణ, పోలాకి మోహనరావు, జడ్యాడ జయరాం, కణితి నారాయణమూర్తి, బార్నాన బాలకృష్ణ, తమిరె బలరాం, పూడి ఆశారాణి, ఈట్బాడ శ్రీనివాసారావు, మళ్ల సీతారాం, పోలాకి సాంబమూర్తి, సైలాడ లావన్న, బగాది హరి తదితరులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఉమ తదితరులు

ప్రతి ఇంటా.. సీఎం మాట



సోంపేట: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దాస్ తదితరులు

- జగనన్నే మా భవిష్యత్‌ను విజయవంతం చేద్దాం
- సంక్షేమాన్ని వివరిద్దాం
- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు నాయకుల పిలుపు



నందిగాం: పార్టీ కిట్లు అందజేస్తున్న జయరాం



కంచిలి: మాట్లాడుతున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటగా తెలియజేద్దామని ఆ పార్టీ నాయకులు పిలుపునిస్తున్నారు. అన్ని మండలాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఎంపీపీ కార్యాలయంలో పోస్టర్లను రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి గురువారం ఆవిష్కరించారు. సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, పార్టీ కార్యదర్శి రాంపత్ని చిట్టిబాబు, మాజీ సర్పంచ్ బర్రి బలరాంరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి పాల్గొన్నారు.

టెక్కలి: పేదలకు నిష్పక్షపాతంగా ప్రభుత్వం చేస్తున్న మేలును క్షేత్రస్థాయిలో వివరించాలని మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్ కోరారు. మేజర్ పంచాయతీ పరిధి 2, 3, 5 గ్రామ సచివాలయాలతో పాటు బొప్పాయిపురం, చాకిపల్లి గ్రామ సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్ సన్నాహక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లంతా వారికి కేటాయించిన కుటుంబాలను నేరుగా కలిసి, ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గూర్చి వివరించాలని సూచించారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, వి.తవిటయ్య, ప్రత్యేకాహ్వానితుడు ఎస్.శంకర్, నాయకులు బి.రమేష్, డి.రంగబాబు, టి.లోకేష్, ఎ.రవి, బైరాగి తదితరులు పాల్గొన్నారు.

కవిటి: మండలంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతున్నామని మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ తెలియజేశారు. మండల కేంద్రంలో జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో మండల పార్టీ నేతలు మాట్లాడారు. అనంతరం కార్యక్రమం పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పి.లక్ష్మణరావు, వైస్ ఎంపీపీలు పి.నేతాజీ, కె.గోపయ్య, మండల వ్యవసాయ సలహా మండలి కన్వీనర్ డి.కృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వై.సీలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వై.అశోక్, మండల కో–ఆప్షన్ సభ్యుడు పి.శేఖర్, పి.శ్రీరాములు, పి.నీలాచలం, ఎం.లచ్చయ్య, బి.రమణ, బి.నాగు, పి.జయరావు, ధర్మారావు, దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: రాష్ట్రంలో జగనన్న పరిపాలనతోనే అన్నివర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పురుషోత్తపురం, కంచిలి–1, కంచిలి–2 సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లపై ఉందన్నారు. సమావేశాల్లో మండల జేసీఎస్ ఇన్‌చార్జి కొణపల సురేష్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, వైస్ ఎంపీపీ పాలిన కామాక్షి, బొగాబెణి ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు, వైఎస్సార్‌సీపీ నేతలు పైల మోహనరావు, డొక్కరి బలరాం, పాలిన చిరంజీవి, వంకల ఉమాపతి, సీహెచ్ బాబూరావు, కొల్లి మల్లేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్లు రాజు, చౌదరి, ఖొగయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ఇచ్ఛాపురం: జగనన్నే మా ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణమణి, ప్రచార విభాగ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, జేసీఎస్ కన్వీనర్ సాలిన డిల్లి తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: మండలంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ కోరారు. పట్టణంలో పార్టీ నాయకులు, కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహ సారథులతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తడక యశోద, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పార్టీ నాయకులు కర్రి కామేశ్వరరావు, నగిరి ప్రభావతి, యర్ర రజనీ, పొడుగు కామేశ్వరరావు, బేసి ఖగేశ్వరరావు, బతకల మోహనరావు, పి.గున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని మహసాహెబ్‌పేట పంచాయతీ కమలనాభపురం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ పోస్టర్లను ఎంపీపీ రోణంకి ఉమ, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎస్.ధనలక్ష్మి, రెడ్డి లక్ష్మణ్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: మండలంలో శుక్రవారం నుంచి నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రభుత్వం చేసిన మంచిని వివరించాలని సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కన్వీనర్లు, గృహ సారథులకు పార్టీ కిట్లు అందజేశారు.



ఇచ్ఛాపురం రూరల్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న లోకేశ్వరరెడ్డి తదితరులు



ఇచ్ఛాపురం: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు



కవిటి: పోస్టర్లు విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



టెక్కలి: కిట్లు అందజేస్తున్న జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్ తదితరులు